ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 22 నవంబర్ 2025 | ■ 13 పేజీలు



## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎస్పీ, ఏఎస్పీల బదిలీ

■ కుమ్రంభీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బదిలీ ■ నూతన ఎస్పీగా నితిక పంత్
■ ఆదిలాబాద్‌కు అదనపు ఎస్పీ(అడ్మిన్)గా మౌనిక ■ కాజల్ సింగ్‌కు ఉట్నూర్‌లోనే పదోన్నతి , పోస్టింగ్
■ నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్ ■ భైంసా ఏఎస్పీగా రాజేశ్ మీనా

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పత్తి, సోయాబీన్ కొనుగోళ్లలో సీసీఐ, మార్క్‌ఫెడ్‌లు కొర్రీలు పెట్టడంపై కర్షకులు, అఖిలపక్షం నాయకులు కన్నెర్ర చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి-44పై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా, ఆయా ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వాహనాలు, బైక్‌లు, ఎండ్లబండ్లలో వచ్చి మండుటెండలో రోడ్డుపై బైఠాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు తమ వెంట జొన్న (సద్ది) రొట్టెలు తెచ్చుకోగా, మాజీ మంత్రి జోగు రామన్న, ఆయా పార్టీల నాయకులు తింటూ నిరసన తెలిపారు. ఆపై రైతులు మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో పత్తికి క్వింటాలుకు రూ.8110, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సోయాకు క్వింటాలుకు రూ.5328 చొప్పున మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, మార్కెట్ యార్డుకు పత్తి, సోయాబీన్ అమ్మకానికి తీసుకొస్తే నిబంధనల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించడం లేదంటూ మండిపడ్డారు. ఇకనైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తి, సోయా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆందోళన చేపట్టడంతో ఇరు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.



# కొనుగోళ్లలో కొర్రీలపై కన్నెర్ర



■ భోరజ్‌లోని జాతీయ రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా
■ పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు
■ పత్తి, సోయాబీన్ కొనకుండా నిబంధనల పేరిట అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారంటూ ఆగ్రహం
■ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు
■ రైతుల కోసం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఏం చేశారో చెప్పాలి
■ కేంద్రమంత్రిని కలవడం వెనుక అంతర్యమేమిటో ■ జోగురామన్న
■ రైతు సమస్యలపై స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక

11

## పచ్చ 'ధనం' పారేశారు



7

■ నెరవేరని వనమహోత్సవ లక్ష్యం..
■ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా
■ ముళ్లపొదల్లో వనహోత్సవ మొక్కలు
■ కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం..

### మహా యోధుడు

## మడావి హిడ్మా



ఆదివాసీల అస్తిత్వం కోసం ఆదివాసీల మనుగడ కోసం ఆదివాసులు పోరాడుతూనే ఉంటారు.. రాంజీ గోండు, బిర్సా ముండా, గుండాదుర్, కొమరం భీమ్ రాణి దుర్గావతి నక్సల్బరీ శ్రీకాకుళం, ఇంద్రవెల్లి అమర వీరుల పోరాట స్ఫూర్తితో తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన నిలిచిన విప్లవ వీరుడు.

## బాలల పరిరక్షణ అందరి బాధ్యత

పిల్లల రక్షణ, భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లతో కలిసి బాలల భద్రత, బాల్య వివాహాలు, పాక్సోచట్టం, చైల్డ్ ప్రొటెక్షన్‌పై అధికారులతో సమావేశం నిర్వహించారు.

■ నేటికీ బాల్య వివాహాల నమోదు ఆందోళనకరం
■ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి
■ ఆడపల్లలకు చదువు కీలకం..
■ బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి
■ దేశంలో నెంబర్‌వన్ అస్పిరేషనల్ బ్లాక్‌గా నార్నూర్ నిలవాలి
■ కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతిమీనన్
■ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం



13

### ఆ తల్లుల సంతోషం

## ఎంతో సేపు నిలవలేదు

ఆదిలాబాద్ రిమ్స్‌లో బాలింత, శిశువు మృతి
వైద్యుల నిర్లక్ష్యమే బాధితుల ఆందోళన
మంచిర్యాల జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రిలో చిన్నారి మృతి
నిర్మల్ జిల్లాలో కబోర్డు మీదపడి పసికందు..

11



**ప్రాణం తీస్తున్న ప్రైవేటు వైద్యం**

ప్రభుత్వ దవాఖానాల్లో కంటే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో మంచి వైద్యం లభిస్తుందని అక్కడికి వెళితే పాణాలకే భరోసా లేకుండా పోతోంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనం. తాజా మంచిర్యాల జిల్లాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చిన్నారి మృతి చెందగా, నిర్మల్ జిల్లాలో నవజాత శిశుపై ఆస్పత్రిలోని కబోర్డు పడి శిశు మృతి చెందింది. ఆదిలాబాద్ రిమ్స్‌లో బాలింత, శిశువు మృతి చెందారు.

# వయోవృద్ధుల అంటే గౌరవభావం కలిగి ఉండాలి

- సమాజాభివృద్ధిలో వయోధికుల పాత్ర కీలకం
- వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహనఉండాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హెూమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు tgseniorcitizens.gov.in వెబ్‌సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్‌కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయావృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయ



స్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్‌పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రైతులు మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలి

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**దహెగాం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో రెండు వరి కొనుగోలు కేంద్రాలను సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల వారికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు బోనస్ కూడా లభిస్తుందని తెలిపారు. డబుల్ బీటీ రోడ్ నిర్మాణం వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే మండలంలో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టనున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు. అందులో భాగంగా, ముఖ్యమైన కల్వాడ నుండి ఒడ్డుగూడ వరకు రూ.41 కోట్ల అంచనా వ్యయంతో బ్రిడ్జిలతో సహా డబుల్ బీటీ రోడ్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్డిఓ దత్తారావు, డిసీఎస్ఓ వసంత లక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి బోర్కుట్ వెంకటి, ఏడీఓ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ ధనుంజయ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు మండల వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ అధికారులు, తహశీల్దార్, ఏపీఎం పాల్గొన్నారు.



### కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన

# ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

జలసంచాయ్‌- జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఇటీవలి న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా స్వీకరించినందున, శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో ముథోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మిని ఎమ్మెల్యే సన్మానించి, అభినందించారు. అంతకుముందు పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంలో అధికారుల కృషి విలువైనదని అన్నారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లా జాతిని మరింత నిలిపేలా తోడ్పాటును అందించాలని తెలిపారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైలు పెట్రోకార్ సిబ్బంది నారిశక్తి పోలీసులు రోడ్లపై తనిఖీలు నిర్వహించి రోడ్డు నిబంధనలు పాటించని వాహనాలపై జరినామా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి జరిమానా విధించారు.



# కష్టపడేతత్వం ఉంటే ఏదైనా సాధించవచ్చు

## న్యూరో వైద్యులు నరసింహారెడ్డి

**మామడ, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రముఖ న్యూరో వైద్యులు నరసింహారెడ్డి అన్నారు. అంతర్జాతీయ ఐరన్ మ్యాన్ టైటిల్ పోటీల్లో గెలుపు పొందడంతో శుక్రవారం మండలంలోని పొన్కల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రకృతి అందాల నడుమ పాఠశాల ఉండడం వలన మనసు పులికరించి పోతుందన్నారు. ఇంత చక్కని పాఠశాలలో విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకుని, ఉన్నత స్థానానికి ఎదిగి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. పాఠశాలకు 25 ఫ్యాన్లను ప్రధానోపాధ్యాయులు అరవింద్



కుమార్‌కు విరాళంగా అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన కటకం సుదర్శన్ గ్రంథాలయానికి సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను అందించారు. పాఠశాల అభివృద్ధి కోసం వీఈడీసీ, వీడీసీ సభ్యులు నిరంతరం పాటుపడడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ఉమేష్ రెడ్డి, క్యాషియర్ నిమ్మతోట గంగారెడ్డి సభ్యులు ముత్యం రెడ్డి రవి, నాయకులు లింగన్న, నర్సారెడ్డి, నరేష్ రెడ్డి, భూమేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గంగపుత్రులకు అండగా ఉండాలి

**ఖానాపూర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

వృత్తిలో పని చేస్తున్న గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉండాలి గంగపుత్ర సంఘం పట్టణ అధ్యక్షుడు పరిమి సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సంబరాలు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మని చిత్రపటానికి పూలమాలలతో పూజించి, గంగపుత్రుల నీలిరంగు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం పట్టణ అధ్యక్షుడు పరిమి సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మత్యకారుల దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషకరమన్నారు. మత్స్యకారులు రాత్రులు, పగలు అనకుండా చెరువులో, నదులలో చేపల వేటకు వెళ్తునట్లు ఆయన పేర్కొన్నారు.



# 5కే రన్ విజయవంతం చేయాలి

**కాగజ్‌నగర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలో ఫిట్ ఇండియా వారి ఆధ్వర్యంలో 5-కే రన్ ఆరోగ్య కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 23 (ఆదివారం) ఉదయం 7:00 గంటలకు ప్రారంభం కానున్నది. ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణ, శారీరక దృఢత్వం, ఈ ప్రత్యేక కార్యక్రమానికి అందరినీ సాదరంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆరోగ్యమే నిజమైన మహాభాగ్యం అన్న సందేశాన్ని వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో అందరూ ఈ 5-కే రన్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మహా యోధుడు మడావి హిడ్మా







ఆదివాసీల అస్తిత్వం కోసం ఆదివాసీల మనుగడ కోసం ఆదివాసులు పోరాడుతూనే ఉంటారు.. రాంజీ గోండు, బిర్సా ముండా, గుండాదుర్, కొమరం భీమ్ రాణి దుర్గావతి నక్సల్బరీ శ్రీకాకుళం, ఇంద్రవెల్లి తది ఆతర ఆదివాసి అమర వీరుల పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకొని తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి రక్తపు బొట్టు చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడిన గొప్ప భారత విప్లవోద్యమ విప్లవ వీరుడు అడవి తల్లి ముద్దు బిడ్డ ఆదివాసీల ఆశ జ్యోతి మడవి హిడ్మ కు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. మాడవి హిడ్మ ఒక గొప్ప యోధుడు నిజమైన నిస్వార్థ దేశ భక్తుడు,ఒక గొప్ప ఆదివాసి వీరుడిని కోల్పోయిన ఆదివాసి సమాజం... గెరిల్లా యుద్ధ వీరుడిని కోల్పోయిన ఆదివాసిలు పీడిత ప్రజలకు విప్లవాభిమానులకు అభిమాన నాయకుడు. సోషల్ మీడియాలో ఉన్న సమాచారం ప్రకారం మడివి హిడ్మ పేరు ప్రపంచ వ్యాప్తంగా ఓ సంచలనం దోపిడి పాలకవర్గాలకు,ఉచ్చ పోయించి, చరిత్ర సృష్టించిన గొప్ప వ్యక్తి మడవి హిడ్మ అది ఆదివాసి కావడం చాలా గర్వ కారణం,కొన్ని లక్షల మందికి ప్రేరణా, ఆదర్శం, అసంఖ్యాక ఆదివాసి పోరాట యోధులు గర్వించదగిన వారసుడు,దోపిడి పాలకవర్గాలకు సింహ స్వప్నమై,అశేష పీడిత ప్రజల వ్యతిరేకులకు,కార్పొరేట్ ప్రభుత్వాలకు బెదురు పుట్టించిన వీరుడు, పీడిత ప్రజలకు భూమి బుక్తి విముక్తి కావాలని ఆదివాసీలకు స్వేచ్ఛ సమానత్వం స్వయం పరిపాలన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించాలని జల్ జంగిల్ జమీన్ పై పూర్తిస్థాయి హక్కు ఆదివాసీలకే కల్పించాలని ఆదివాసి చట్టాలను హక్కులను అమలు చేయాలని నిస్వార్ధంగా అంకితభావంతో పనిచేసిన మహోన్నత నాయకుడు కండ్ల ముందు చావు ఉన్నా భయపడకుండా, బయట ప్రపంచానికి వెళ్ళితే బ్రతకవచ్చని,రాజీ అయిన లగ్జరీగ ఉండొచ్చని తెలిసినా తాను నమ్మిన ప్రజలకు పోరాడిన నేలకు ఓటమి పేరు రాకూడదని, వారి ఆశయం బ్రతకాలని శత్రువులను లెక్క చేయకుండా తాత్కాలిక చావును లెక్కచేయకుండా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా రాజీ లేని పోరాటం చేసి ప్రభుత్వం, కార్పొరేట్ కంపెనీలు చేసిన రాజ్యం కుట్రలో, లొంగుబాటును తిరస్కరిస్తూ అమరత్వం,వీర మరణం పొందిన ఆదివాసి విప్లవ వీరునికి విప్లవ జోహార్లు. ఆయనతోపాటు ఒరిగిపోయిన ఉద్యమ సహచరులందరికీ కన్నీటి నివాళి, మీ అమరత్వం రమణీయమైనది అధికారాన్ని కౌగిలించుకొని మరో ప్రపంచానికి వాగ్దానం చేసింది. వీరుడు మరణించ వచ్చు కానీ ఆయన రగిలించిన స్ఫూర్తికి మరణం లేదు. ఆయన ఆశయాలతో ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచావు.మా మౌనమే రాజ్యానికి సమాధానం. రాజ్యం చాలా బలంగా ఉండి పెద్దది కావొచ్చు, రాజ్య హత్యలు చేయొచ్చు కానీ కాలం తప్పక శిక్షిస్తుంది, సమాధానం చెబుతుంది.ఈ దేశ మూలవాసులు ప్రకృతి ఆరాధికులు,రక్షకులు ఆదివాసీల ఉసురు తగులుతుంది,నాశనం అయిపోతారు.హిడ్మా ఈ ప్రపంచానికి చెప్పదలుచుకున్న ఆఖరి నిస్వార్థమైన అంకితబావమైన ఆలోచన భావజాలాన్ని కార్పొరేట్ ప్రభుత్వాలు గొంతు నొక్కినా ఆ ప్రకృతి ద్వారా తెలియజేస్తుంది మళ్ళీ లక్ష గొంతుకలై చిగురిస్తుంది. కలియుగంలో కూడా ధర్మం మూడు పాదాల మీద నడుస్తున్న ఆదివాసి ప్రాంతం లో ధర్మం తాత్కాలికంగా ఓడిపోవచ్చు అంతిమంగా విజయం ధర్మానిదే, అనే సత్యం,చరిత్ర పాలక ప్రభుత్వాలు తెలుసుకోవాలి. ప్రభుత్వాలకు దమ్ముంటే మాఆదివాసి గ్రామాలకు కనీస తక్షణ మౌలిక సమస్యలు కరెంట్, రోడ్లు, మంచి నీళ్ళు, హాస్పిటల్,విద్యా ఉద్యోగం కల్పించండి అదేవిధంగా మాసంస్కృతి సాంప్రదాయాలు మాఅస్తిత్వంపై దాడి చేయకండి చాలు.లేని చట్టాలు మాకు వద్దు,ఉన్న 5, వ, షెడ్యూల్ 6,వ, షెడ్యూల్ ప్రాంతాల చట్టాలను అమలు చేయండి చాలు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ ఆదివాసి గూడేలకు విద్య వైద్యం కరెంటు మంచి నీళ్లు రోడ్లు లేకుండా ఉన్నాయంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముంది. కేంద్రంలోని భారత ప్రభుత్వం ఖగర్ పేరుతో మధ్య భారతంలో వందలాదిమంది ఆదివాసీలను ఆదివాసులకు నాయకత్వం వహిస్తున్న ఆదివాసీ నాయకులను టార్గెట్ చేస్తూ అననం చేస్తూ వస్తుంది 31, మార్చ్ 2026, వరకు భారతదేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తాం అంటూ రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ విరుద్ధంగా చట్ట విరుద్ధంగా చట్ట సభలో మాట్లాడడం జరిగింది అయినా దేశంలోని సుప్రీంకోర్టు, జాతీయ మానవ హక్కుల కమిషన్ మరియు ప్రజాస్వామ్యవాదులు బుద్ధిజీవులు ప్రజలు ఎవరు కూడా నోరు మెదపడం లేదు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వనికి నిజంగా ఆదివాసీల పైన అనగారి నా వర్గాల పైన ప్రేమ ఉంటే అసమానతలు పేదరికం నిరుద్యోగం అణిచివేత దౌర్జన్యాలు దోపిడీలు 31 మార్చి 2026 వరకు రూపుమాపాలి కానీ దానికి విరుద్ధంగా ఆదివాసి ప్రాంతాలలో ఉన్న లక్షల కోట్ల అటవీ సంపద ఖనిజ సంపదను బహుళ జాతి కంపెనీలకు పెట్టుబడదారులకు అంబానీ ఆదాని వేదాంత, రతన్ టాటా విజయ్ మాల్యా నీరవ్ మోడీ లాంటి బడా పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికే కేంద్రంలోని అమిత్ షా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప ఆదివాసీల అభివృద్ధి కోసం కాదు అందులో భాగంగానే పెట్టుబడిదారులు పాలకవర్గాలు కలిసి దోపిడీ పద్ధతులను మానవ సంబంధాలను ఆధునికరించి వర్ణం జాతి మతం లింగం కులం ప్రాంతం భాష వంటి అనేక రూపాల్లో కార్మికులను పీడిత ప్రజలను ఆదివాసీలను విడదీసి తమ దోపిడిని తీవ్రతరం చేసింది అందులో భాగంగానే మధ్య భారతంలో ఉన్న అటవీ సంపద ఖనిజ సంపద ఆదివాసులకి దక్కాలని ఆదివాసీల పక్షాన నిలిచినందుకు ఆదివాసులకు నాయకత్వం లేకుండా ఆదివాసీల పక్షాన పోరాడకుండా ఉండడానికే మడవి హిడ్మనీ భారత ప్రభుత్వం పట్టుకొని హత్య చేసింది కానీ పేదరికం నిరుద్యోగం అసమానతలు అణిచివేత దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతవరకు ఆదివాసీలు తమ అస్తిత్వం కోసం స్వేచ్ఛ స్వమనత్వం స్వయం పరిపాలన కోసం జల్ జంగల్ జమీన్ పై పూర్తి హక్కు కోసం పోరాడుతూనే ఉంటారు ఇది చరిత్ర చెప్పిన సత్యం. ఆదివాసీలు ఏపార్టీలతో సంబంధం లేకుండా తరతరాలుగా తమ అస్తిత్వం కోసం పోరాడుతూనే ఉన్నారు ఇంకా పోరాడుతూనే ఉంటారు.



**గోడం గణేష్**
తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందజేయాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీవో భిక్షపతితో కలిసి శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, సబ్ ఇన్‌స్పెక్టర్లతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై వీసీ ద్వారా ఆదేశాల జారీ చేశారని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిలాలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించనున్నామని తెలిపారు. గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను తహసీల్దార్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సబ్ ఇన్స్‌పెక్టర్ సంతకాలతో అందించాలన్నారు.ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డెడికేషన్ కమిషన్ కేటాయించిన ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీలోగా ఓటరు జాబితాలోని అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. 23న తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించాలని తెలిపారు. పోలింగ నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల కార్యాచరణ ఖరారు అయిన రోజు నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్ఠంగా అమలు చేయాలని తెలిపారు.

## రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలి



**బెల్లంపల్లి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శిశుమందిర్ రోడ్డు విస్తరణలో భాగంగా ఉపాధి కోల్పోయిన వ్యాపారులకు నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ నాయకులు బాధి తులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ ఎక్కడ లేని విధంగా బెల్లంపల్లిలో 60ఫీట్లు, వంద ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేస్తూ వీధి వ్యాపారులను, నిరుపేదలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రోడ్డు వెడల్పులో ఉపాధి కోల్పోతున్న వ్యాపారులకు ఇండ్లు కోల్పోతున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా సాయం చేయాలన్నారు. సమస్యలు పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే హైదరాబాద్‌కే పరిమితమవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే లేకపోవడంతో క్యాంప్ కార్యాలయం గేటుకు వినతిపత్రం అందించాల్సిన దుస్థితి ఏర్పడ్డదన్నారు. శిశుమందిర్ రోడ్డు విస్తరణలో 60 ఫీట్ల నుంచి 40తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించాలని, ఇండ్లు పోగొట్టుకున్న వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, నాయకులు పులగం తిరుపతి, గోవర్ధన్ పాల్గొన్నారు.

# 'నార్నూర్' దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలి



- నార్నూర్ బ్లాక్ దేశ వ్యాప్తంగా టాప్-5 ఆస్పిరేషనల్ బ్లాక్‌లలో నిలవడం గర్వ కారణం
- కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతి మీనన్

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** దేశంలోనే నంబర్‌వన్ ఆస్పిరేషనల్ బ్లాక్‌గా నార్నూర్ నిలవాలని కేంద్ర పర్యవేక్షణ అధికారి ప్రీతి మీనన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ పురోగతిపై ఆమె జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ, నార్నూర్ బ్లాక్ దేశ వ్యాప్తంగా టాప్-5 ఆస్పిరేషనల్ బ్లాక్‌లలో నిలవడం గర్వ కారణమని అన్నారు. సమన్వయం, ప్రణాళికతో పని చేస్తే దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించగల సామర్థ్యం నార్నూర్‌కు ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు కేంద్రం తరఫున అవసరమైన సాంకేతిక, పరిపాలన సహకారం అందించబడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రపతి, ప్రధానమంత్రి చేతుల మీదుగా జాతీయ పురస్కారాలు అందుకున్న కలెక్టర్ రాజర్షి షాను ఆమె అభినందించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, నార్నూర్ మండలంలో లబ్దిదారుల ఆధారంగా మహువ లడ్డు యూనిట్, వెదురు ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. ఎన్జీవో సహకారంతో డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేసినట్టు, అలాగే ట్రైబల్ మ్యూజియం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. నార్నూర్‌లో ఆధారిత బోధన, ఇంగ్లీష్ మీడియం ప్రత్యేక తరగతులను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, హౌసింగ్, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, తాగునీటి సరఫరా తదితర రంగాల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. సమీక్షకు ముందు కేంద్ర పర్యవేక్షణ అధికారి, కలెక్టర్ మహువ లడ్డు, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా వైద్యారోగ్య అధికారి డా. నరేందర్, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్‌తో పాటు విద్య, వైద్యం, హౌసింగ్, పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





- రైతులు దళారులను నమ్మిమోసపోవద్దు
- రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి
- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం ముథోల్ మండలంలోని తరోడ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. క్వింటాల్ ఏ గ్రేడ్ వరి రకం ధాన్యానికి రూ.2389, బిగ్రేడ్ క్వింటాల్ వరి రకం ధాన్యానికి రూ.2363ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు లు ప్రైవేటు వ్యాపారుల దగ్గరకు వెళ్లి నష్టపోకుండా ప్రభు త్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని చెప్పారు. 28 ప్యాకేజీ పనులు సాగేందుకు తనవంతుగా కృషి చేస్తున్నామని దీనివల్ల 50 వేల ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు. ఈకార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,ఏపి ఎం గురు చరణ్, ఏవో రచన, మాజీ ఎంపీటీసీలు బండారి గం గాధర్, నాయకులు నర్సగౌడ్, విశ్వనాథ్ పటేల్, రవికిరణ్ గౌడ్, సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, రాము, సాయి పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

## బజార్‌హత్నూర్‌లో కార్డన్ సెర్చ్
## 44 బైకులు స్వాధీనం

**బజార్‌హత్నూర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఇంద్రవర్ధన్, సిఐ గురు స్వామి మాట్లాడుతూ గ్రా మాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని, వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని 44 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని సరైన పత్రాలు లేని వాహనాల పై కేసు నమోదు చేశారు. పలువురితో 22 వేల రూపాయలు పెండింగ్ చలాన్లు కట్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సంజయ్ కుమార్, బోత్ ఎస్సై సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు







- బాధితులకు అండగా జిల్లా పోలీసులు ఉండాలి
- సిబ్బందికి క్రమశిక్షణ నీతి నిజాయితీ తప్పనిసరి
- కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞాన కీలకం
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** ప్రజా రక్షణలో 24 గంటలు కృషి చేస్తున్న బలమైన శక్తిగా ఉండే పోలీసు వ్యవస్థ సిబ్బందికి క్రమశిక్షణ సమయపాలనతో పాటుగా, నీతి నిజాయితీలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పోలీసు సిబ్బంది వ్యవస్థ కీర్తి ప్రతిష్టలను పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. మొదటగా సిబ్బంది ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ఐ వి.విష్ణువర్ధన్ పూల మొక్క అందజేసి ఆహ్వానించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై దృష్టి సారించాలని, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో చెట్లను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులను కేసు పరిస్థితిలను తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది కి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ 24 గంటలు పనిచేసే వ్యవస్థలలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణ బాధ్యతలను పోలీసు వ్యవస్థ చేపడుతుందని, దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడు పోలీసు కీర్తి ప్రతిష్టలు సమాజంలో ఉన్నత స్థాయికి చేరుతాయని తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని, గ్రామాలను సందర్శిస్తూ వారికి సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ క్లబ్, పోలీసు అక్క, మహిళల భద్రత, షీ టీం, ముఖ్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ పూర్తి సమాచార సేకరణ చేపట్టి ప్రజలలో మమేకం కావాలని తెలిపారు. నూతన ఆవిష్కరణలను తెలుసుకొని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసుల దర్యాప్తు పరిశోధనలు నిర్వహించాలని బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ఐ వి విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**వాంకిడి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియో గం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి అన్నారు. మండలంలోని ఎనోలిగూడ గ్రామాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పీఎం జన్‌మన్ ద్వారా గ్రామానికి 19 ఇళ్లు మంజూరు అయినప్పటికీ అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని తమ సమస్య పరిష్కరించాలని ఈశ్వరిబాయికి గ్రామస్థులు విన్నవించుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతంలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కుమరం ఈశ్వరిబాయి రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో 20 కొలం గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొలాం సంఘం నాయకులు జలపతి, అన్నిగా, అన్నపూర్ణ, పగ్గు, లింగు, తుకారాం, లేతు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాలలో వసతి గృహాల తనిఖీ

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల నిర్వహణపై తరచూ ఫిర్యాదుల నేపథ్యంలో ఆ శాఖ అప్రమత్తమైంది. రెండు రోజులుగా జిల్లాలోని ఆయా వసతి గృహాలను రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ రావు తనిఖీలు చేస్తున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాలిక హాస్టల్ను సందర్శించారు. వసతి గృహ నిర్వహణ, రికార్డులు, భోజనం మెనూ, సరకుల నాణ్యత, వసతులపై ఆరా తీశారు. వార్డెన్లు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు ఉంటాయన్నారు. జిల్లా అధికారులు దుర్గా ప్రసాద్, ధర్మ నందగౌడ్ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**దహెగాం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

దహెగాం మండలం బొప్పురం గిరిజన గ్రామానికి రోడ్డు, వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు, వంతె నిర్మాణంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రోడ్డు, వంతెన నిర్మాణానికి రూ.3.13 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం ఇటీవల దహెగాం మండల కేంద్రంలో సాగర్‌గౌడ్, గోపాల్ మృతి చెందడంతో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిగౌడ్, వైస్‌చైర్మన్ ధనుంజయ్, నాయకులు ప్రభాకర్‌గౌడ్, సంజీవ్, సత్యనారాయణ, రమేశ్ తదితరులు ఉన్నారు.

## డీసీసీ అధ్యక్షురాలి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జన్మదిన వేడుకలు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## లక్షెట్టిపేటలో సామూహిక వందేమాతర గీతం

**లక్షెట్టిపేట, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు శుక్రవారం లక్షెట్టిపేట పట్టణంలోని గాంధీ చౌక్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ప్రజలతో కలిసి సామూహిక వందే మాతర గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలందరిని ఏకతాటిపై తీసుకువచ్చిన గీతం వందే మాతర గీతం అని అన్నారు. బంకీం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గేయం స్వాతంత్ర ఉద్యమ సమయంలో ప్రజలందరిలోనూ పోరాటస్ఫూర్తిని రగిలించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరి



గోపాల్ రావు, మండల అధ్యక్షులు హేమంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్తె సత్తయ్య, జిల్లా కోశాధికారి రమేష్ చంద్ జైన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామ వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి మంద రాజేందర్ పాల్గొన్నారు.

## గొర్రెల మందపై చిరుత దాడి.. 25 గొర్రెలు మృతి

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిన ఘటనలో 25 గొర్రెలు మృతి చెందగా.. మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మంచి ర్యాలలోని పొనవెని రాజబాబు నివాస సమీపంలోని చోటుచేసుకుంది. గొర్రెలపై చిరుత పులి దాడి చేసినట్లుగా అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గొర్రెల మృతితో యజమాని పొనవెని రాజబాబుకు దాదాపు రూ.3 లక్షల నష్టం జరిగినట్లు వాపోయారు.

## బెల్లంపల్లిలో సామూహిక వందేమాతర గీతాలాపన



**బెల్లంపల్లి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. వందేమాతరం గీతం రచించి 150 ఏండ్ల సందర్భంగా బెల్లంపల్లి మెయిన్ బజార్లో చేపట్టిన సామూహిక వందేమాతరం గీతాలాపనలో ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ హాజరై గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతట జరుగుతున్న సామూహిక వందేమాతరం గీతలాపన జరుగుతుందన్నారు. బ్రిటిష్ వాళ్లని వెళ్లగొట్టడానికి వందేమాతర గీతం అందరిలో స్ఫూర్తినిచ్చి ధైర్యాన్ని నింపిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం కార్యక్రమం ఇంచార్జి పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, మాజీ కౌన్సిలర్ రాజు లాల్, నాయకులు మద్దర్ల శ్రీనివాస్, కోయల్కర్ గోవర్ధన్ జిదుల రాములు పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత, పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, కోదాటి కళావతి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అధికారుల సమష్టి కృషితోనే జిల్లాకు కేంద్ర అవార్డులు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

అధికారుల సమిష్టి కృషికి నిదర్శనంగానే అవార్డులు, రివార్డులు లభిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటీవల జిల్లాకు లభించిన 'జలసంచాయ్ -జనభగిధరి' అవార్డు సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల భాగస్వామ్యమే ఈ అవార్డుకు కారణం అన్నారు. లక్ష్యాలను సమయానికి చేరుకోవడమే కాకుండా, అమలు విధానంలో పారదర్శకత చూపడంతోనే రాష్ట్ర స్థాయిలో జిల్లా ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో భూగర్భ జలాల సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ ప్రాజెక్టులు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలలో అధికారులు అద్భుతంగా పని చేశారని కొనియాడారు. ముందుముందు ఇదే ఉత్సాహం కొనసాగించాలని సూచించారు. పలువురు క్షేత్రస్థాయి ఉద్యోగులు మాట్లాడుతూ, అత్యల్ప సమయంలో సమర్థవంతంగా కార్యక్రమాలు పూర్తి చేయడానికి కలెక్టర్ మార్గనిర్దేశం ముఖ్య కారణమని తెలిపారు. అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేసి, అవార్డు సాధనలో సేవలందించిన అధికారులకు శాలువాలు చుట్టి సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం 18 ఫాగింగ్ యంత్రాలను మండల స్థాయిలో ఎంపీఓలకు కలెక్టర్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో దోమల నిర్మూలనకు వీటిని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం





## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నిష్ణాతులైన అధ్యాపకుల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరం మేరకు ఎం.పి. ల్యాడ్స్ నిధుల నుండి బస్సు సర్వీసు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు క్రీడలకు సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో వినిపించాలని తెలిపారు. తన తండ్రి, అక్క కూడా వైద్య విద్య అభ్యసించారని, విద్యార్థులు వైద్య రంగాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. వైద్య విద్య పూర్తి చేసుకుని సమాజంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇటీవల కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి జల సంరక్షణ పురస్కారాలలో మంచిర్యాల జిల్లాలో జాతీయస్థాయిలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడం అభినందనీయమని, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఏకాగ్రతతో చదివి మంచిర్యాల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, వైద్య విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. 32 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 250 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని, వైద్య కళాశాలకు అనుబంధంగా చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు సన్మానం

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ను శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల అమలులో స్ఫూర్తిదాయకంగా నిలవడం అభినందనీయమని తెలిపారు.కార్యక్రమంలో ఆప్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ సీహెచ్ వినోద్ కుమార్, ట్రెజరీ అబ్దుల్ సాధిక్, కార్యనిర్వాహక సభ్యులు వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలను

## ప్రభుత్వం పరిష్కరించాలి



**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బైంసాలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజ్మీర సాంకేత్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పుప్పాల దేవిదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహిల్ జావిద్, జిల్లా ఉపాధ్యక్షులు ఆశ మొల్ల మోహన్ మాట్లాడుతూ... పాలకులు మారిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, తక్షణమే ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు. జిల్లా, డివిజన్ మండల కేంద్రాల్లో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. జర్నలిస్టు కేటాయించిన హెల్త్ కార్డులు ఎందుకు పనికి రావడం లేదని, రాష్ట్రంలో 40 వేల హెల్త్ కార్డులు ఇచ్చారని, వీటిని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో, పనిచేసేలా చూడాలన్నారు.

### సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టేలా

## పోస్టులు పెడితే కఠిన చర్యలు

### లోకేశ్వరం ఎస్సై అశోక్

**లోకేశ్వరం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంలోతో పాటు ఆయా గ్రామాల్లో సామాజిక మాధ్యమాల్లో ఇరు వర్గాలను రెచ్చగొట్టే విధంగా అనుచిత పోస్టులపై కఠిన చర్యలు తప్పవని, ఎస్సై అశోక్, హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్టకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతగా, వినియోగించు కోవాలి. మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యం అని ఎస్సై జి అశోక్ స్పష్టం చేశారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలి

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

సర్వీస్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి టెట్ పరీక్ష నుండి మినాయింపు ఇవ్వాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణ అన్నారు. 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పనిచేస్తున్న వారికి టెట్ పరీక్ష నుండి మినాయింపు ఇవ్వడానికి ఆ దిశగా పార్లమెంటులో చట్ట సవరణ చేయడానికి గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యా హక్కు చట్టం ప్రకారం 2010 సంవత్సరానికి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నిరాయింపు ఇవ్వాలన్నారు. చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం ప్రతినెల 700 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన హామీ నీ కూడా విస్మరించారని అన్నారు డిసెంబర్ 9 లోపల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించని



పక్షంలో రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టీ గంగ మోహన్ మండల అధ్యక్షులు ఎస్ గంగాధర్ ప్రధాన కార్యదర్శి కృష్ణ మండల ఉపాధ్యక్షులు బాబురావు శ్రీనివాస రావు సునీల్ ప్రధానోపాధ్యాయులు కే గంగాధర్ మరియు భూమేష్ రాములు సురేఖ రేణుక హనుమాన్లు లక్ష్మీకాంత్ సిందే భూపతి నరేష్ శ్రీకాంత్ సిఅర్‌పి పోతన తదితర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హాలో ఆదివాసీ - చలో ఉట్నూర్



**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

లంబాడాల ఎస్టీ హెూదాను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉట్నూర్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ మైదానంలో నిర్వహించే ఆదివాసీ ధర్మ యుద్ధం మహాసభని జయప్రదం చేయాలని కోలవార్ రాష్ట్ర నాయకులు కూర్మ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని కుమురం భీం కోలవార్ మన్నెవార్ సంక్షేమ సంఘ భవనంలో కోలవార్ రాష్ట్ర నాయకులు కూర్మ రాజు, జిల్లా నాయకులు డబ్బా బాపు, రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు పెందోర్ రాజు ఆధ్వర్యంలో పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌటాల మండలంలోని అన్ని గిరిజన గ్రామాల నాయకులు గ్రామాల్లో పర్యటించి ఆదివాసీలకు అవగాహన కల్పించారు. ఆదివాసీల రిజర్వేషన్‌ను కొల్లగొట్టి ఉపాధి, ఉద్యోగాలను లంబాడాలు, సుగాలిలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు స్పందించి లంబాడాలు, సుగాలీల ఎస్టీ హెూదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ గూడెం గ్రామం నుంచి ఆదివాసీలు భారీగా తరలివచ్చి ఆదివాసి ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కుర్మ ప్రసాద్, గంట గోపాల్, బండి బాపురావ్ మండల అధ్యక్షులు ఆత్రం సత్తయ్య, నాయిని సిద్దయ్య, బుర్స హన్మంతు యువకులు ప్రశాంత్, సుగుణాకర్, ఉమేష్ పాల్గొన్నారు.



### ఏటీసీ ద్వారా నిరుద్యోగ యువతకు

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఎ.టి.సి.)ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై. రమేష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వివిధ ట్రేడ్ లలో నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చుని, కోర్సు శిక్షణ అనంతరం అప్రెంటిస్ సమయంలో దాదాపు నెలకు 12 వేల రూపాయల వరకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు వృత్తి విద్య శిక్షణ అందించి వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి భవిష్యత్తులో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# నెరవేరని వన మహోత్సవం లక్ష్యం

### అధికారుల నిర్లక్ష్యం ప్రజాధనం దుర్వినియోగం

**భీమిని, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
వన మహోత్సవం మొక్కలపై అధికారుల నిర్లక్ష్యం తేట తెల్లమవుతుంది. ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుపెట్టి పర్యావరణ పరిరక్షణ పెంపొందించేందుకు చేపట్టిన వన మహోత్సవం నీరుగారుతోంది. మంచిర్యాల జిల్లా భీమిని మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకున్న ఘటన ఇది. ఒకవైపు పచ్చదనం పెంపొందించాలని ప్రభుత్వం కోట్ల రూపాయలు వేచ్చిస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం ఆ ప్రయత్నానికి నీరుగారుస్తుంది. భీమిని మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనుక వైపు భాగములో గుంతలు తోడి మొక్కలు నాటకపోవడంతో మొక్కలు ఎండిపోయి దర్శనమి స్తున్నాయి. ప్రభుత్వ అధికారుల సమన్వయ లోపం ముందు చూపు లేకపోవడంతో మొక్క లు ఎండిపోయి కనిపిస్తున్నాయి. దీంతో వనమహోత్సవం లక్ష్యం నెరవేరడం లేదు. కాగితాల లెక్కలకే మొక్కలు పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. మొక్కలు నాటి నిర్వహణ చేయాల్సిన అధికారులు గాలికి వదిలి వేయడంతో మొక్కలు ఎండిపోయి దర్శనమిస్తుండడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కలను నాటి సంరక్షించాల్సిన అధి కారులు బాధ్యత మరవడంపై అర్థం కావడం లేదు. ఎండిపోతున్న మొక్కలపై అధికారులు ఎంత నీర్లక్యంగా వ్యవహరిస్తున్నరో తేటతెల్లమవుతుంది. మండల వాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మండలంలో వన మహోత్సవం మొక్కలు నాటి సంరక్షించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.



## కలెక్టర్‌కు వేదపండితుల ఆశీర్వచనాలు

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా జల్ సంచాయ్ జన్ భాగీదారీ కేంద్ర జల శక్తి శాఖ పురస్కారం అందుకుని ఆదిలాబాద్‌కు వచ్చిన కలెక్టర్ రాజర్షి షాను సనాతన హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేదపండితులతో ఆశీర్వాచనలు అందించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వాచనలను వేదపండితులు అందించారు. ఈ సందర్భంగా సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా వేద పండితుల సమక్షంలో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కలెక్టర్ మన జిల్లా కు లభించడం అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు బండారి వామన్ , కోశాధికారి రేణుకుంట రవీందర్, కార్యనిర్వహక కార్యదర్శి కందుల రవీందర్, సంతోష్ అగర్వాల్, దశరథ్, సంధ్య రాణి, వేదపండితులు సంతోష్ శర్మ వారి బృందం పాల్గొన్నారు. ప్రజాఆరోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇదిలా ఉంటే అటూ అవార్డు తీసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువ, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రాఘురాం రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ. నాయకులు వెంకటరమణ, నవీద్ మోసిన్, దేవిదాస్, దయాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ల్యాప్ టాప్‌ల అందజేత

**లక్షెట్టిపేట, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ విద్యను అందించాలని లక్ష్యంతో సేవా భారతి గ్లోబల్ డాటా సహకారంతో పేద విద్యార్థులకు కంప్యూటర్ ల్యాప్ టాప్‌లను అందిస్తున్నామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథరావు పేర్కొన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేసి మాట్లాడారు. 12 ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ ల్యాబ్ కంప్యూటర్లకు సంబంధించి ల్యాబ్ ష్టాప్, టీచర్ ను ఏర్పాటు చేసి బేసిక్ కంప్యూటర్ విద్య నేర్పాలనే ఉద్దేశంతో ఈ సేవా భారతి ఆధ్వర్యంలో గ్లోబల్ డాటా సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరి గోపాల్ రావు, మండల



అధ్యక్షులు హేమంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి రమేష్ చంద్ జైన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామ వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి మంద రాజేందర్, మాజీ జెడ్పిటిసి ముత్తే సత్తయ్య, సీనియర్ నాయకులు ముఖేష్ గౌడ్, నరేష్ చంద్ జైన్ , గుండ ప్రభాకర్, వేముల మధు, రాజమౌళి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి



**మందమర్రి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ జిల్లా కో-ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం మంచి ర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మరని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించేందుకు డిసెంబర్ 1 నుండి జరుగనున్న పార్లమెంట్ సమావే శాల్లో రాజ్యాంగంను సవరించాలని ఇందు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పార్లమెంట్ లో బీసీ బిల్లుపై చర్చ చేపట్టీ రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని, లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో వేలాది మందితో పార్లమెంటును దిగ్బందిస్తా మని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదనీ, తెలంగాణ ఉద్యమం, ఢిల్లీ రైతు ఉద్యమాల తరహా లో బీసీలు ఉద్యమించి విజయం సాధించాలని కోరారు.



### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ
## కేంద్ర మాజీ మంత్రి తమ్ముడు

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేంద్ర హెూం శాఖ సహాయ మాజీ మంత్రి హన్సరాజ్ గంగారం తమ్ముడు హర్ష చంద్ర గాయపడ్డారు. గురువారం రాత్రి మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ వస్తున్న క్రమంలో జైనథ్ మండలం లక్ష్మీంపూర్ గ్రామ జాతీయ రహదారిపై ఆయన వాహనానికి ప్రమాదం జరిగింది. ప్రమాదంలో హర్ష చంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహన సిబ్బంది రిమ్స్‌కు తరలించారు. ఐతే ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి తరలివచ్చారు. క్షతగాత్రునికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్‌కు ఎమ్మెల్యే సూచించారు.

### అత్యాచారం కేసులో
## ముగ్గురికి రిమాండ్

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మైనర్ బాలిక పై గ్యాంగ్ రేప్ చేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకెళితే ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ కాలనీకి చెందిన 15 ఏళ్ల బాలికను మభ్య పెట్టి.. మహారాష్ట్ర కిన్వట్ తాలూకా పిప్పల్గాంకు చెందిన నిందితులు యోగేష్ జాదవ్(22), సూరజ్ జాదవ్(25), ఆదిలాబాద్ కు చెందిన జాదవ్ నవీన్(26) అనే ముగ్గురు వ్యక్తులు.. కొన్నాళ్లుగా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డట్లు డీఎస్పీ తెలిపారు. ఈ క్రమంలోనే ఆ బాలికను ఓ ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేశారని వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుల పై గ్యాంగ్ రేప్, పోక్సో కేసునమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

## ఆటో, జీపు ఢీ : డ్రైవర్ పరిస్థితి విషమం

**ఉట్నూర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శ్యాంపూర్ గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఆటో, జీపుఢీకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆటోలో కూరగాయలకు ఎక్స్ రోడ్డులోని మార్కెట్‌లో అమ్మేందుకు శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరాడు. ఈ క్రమంలోనే ఉట్నూర్ నుండి ఆదిలాబాద్‌కు జీపు వెళుతుంది. మండలంలోని శ్యాంపూర్ గ్రామ సమీపంలో రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**లోకేశ్వరం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కి జల్ శక్తి జల్ భాగ్యదారి అవార్డు వచ్చినందుకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్డివో విజయలక్ష్మి లకు ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అవార్డు రావడం అబింనదనీయమని ఆయన పేర్కొన్నారు. ఆనంతరం కలెక్టర్ కు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే విన్నవించారు.రైతులు సొయా కొనుగోలు కేంద్రంలో అమ్మిన తరువాత లారీ లలో గోదాములకు పంపుతారు. అయితే కేంద్ర ప్రభుత్వం యొక్క సంస్థ నాపిడ్ వారు ఒక లారీ లో ఉన్న సంచులలో రెండు వందల నుండి 300 వరకు సంచులు తిరిగి కేంద్ర లకు వాపసు పంపుతుండటం వల్ల, రైతులు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నిన్నటి నుండి నాపిడ్ సర్వయర్ లు ప్రతి సెంటర్ కు వచ్చి , కొనుగోలు కేంద్రంలోనే రిజెక్ట్



చేస్తున్నారని, దీనివలన రైతులకు చాలా ఇబ్బంది కలుగుతున్నయని చెప్పారు. ఈ విషయంపై తొందరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు.

# AI బారిన పడిన
# కీర్తి సురేష్

AI బారిన పడిన స్టార్స్‌లో తాజాగా నటి కీర్తి సురేష్ కూడా చేరింది. AIజెనరేటెడ్ మార్ఫ్బడిన తన చిత్రాలు వైరల్ కావడం చూసి ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఉన్నట్టుగా కనిపించే ఫోటోలు అనేక చోట్ల షేర్ అవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇది ఆమె ఇమేజ్‌ను దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. "టెక్నాలజీని వాడుకుంటే అది మంచి టూల్.. కానీ ఇప్పుడు అది నియంత్రణ లేని పరిస్థితికి దారితీస్తోంది" అని కీర్తి వెల్లడించారు. ఆమె ఈ టెక్నాలజీ వినియోగంపై నియంత్రణలు మరియు నిబంధనలు అవసరమని కూడా సూచించారు. సార్వత్రిక భద్రత, డిజిటల్ ఐడెంటిటీ లాంటి విషయాల్లో మహిళలపై జరిగే ప్రమాదాలను ఆమె అభ్యంతరకరంగా చూశారు. కీర్తి భవిష్యత్తులో AIచిత్రాల దుర్వినియోగాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఫార్సు చేశారు.





# 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్ వచ్చేస్తోంది..

ప్రభాస్ అభిమానులకు 'ది రాజాసాబ్' గుడ్ న్యూస్ చెప్పింది. ఇందులోని ఫస్ట్ సింగిల్ విడుదల తేదీని ప్రకటించింది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్న ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణసంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్లు వెల్లడిస్తూ ఓ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు విజువల్ ట్రీట్‌గా ఈ పాట ఉండనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి 9న ఈ రాజాసాబ్ థియేటర్‌లలో సందడి చేయనున్నాడు.

# సిద్దు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..?

డీజే టిల్లులో హీరోగా చేసి సూపర్ హిట్ కొట్టిన సిద్దు జొన్నలగడ్డ జర్నీ ఏమి సాఫీగా జరగలేదు. ముందు చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ వచ్చి సైడ్ రోల్స్ నుంచి విలన్ రోల్స్ అలా లీడింగ్ యాక్టర్ గా ప్రమోట్ అయ్యాడు. కృష్ణా అండ్ హిస్ లీల సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యి సిద్దుకి మంచి పాపులారిటీ తెచ్చింది. ఇక డీజే టిల్లుతో అతని క్యారెక్టరైజేషన్ అతని పంచుల ప్రవాహం నెక్స్ట్ లెవెల్ అనిపించింది. టిల్లు బోయ్ గా ఆడియన్స్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సిద్దు. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్ తో టిల్లు స్క్వేర్ చేసి ఆ సినిమాతో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు సిద్దు.కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే ఆ హీరో జోష్ ఎలా ఉంటుందో తెలుసు కదా.. అలానే సిద్దు టిల్లు స్క్వేర్ తో తన మాస్ స్టామినా చూపించాడు. ఐతే ఆ తర్వాత మాత్రం అతని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. జాక్ డిజాస్టర్ కాగా రీసెంట్ గా రిలీజైన తెలుసు కదా మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. థియేట్రికల్ రిలీజ్ లో సినిమా కొంతమంది బాగుందని అనగా.. మరికొంతమంది పెదవి విరిచారు. ఐతే రీసెంట్ గా డిజిటల్ రిలీజ్ తర్వాత కూడా సినిమాకు అదే రేంజ్ రెస్పాన్స్ వచ్చింది.తెలుసు కదా సినిమాలో సిద్దు రోల్ నిజంగానే టిపికల్ గా అనిపిస్తుంది. ఐతే డీజే టిల్లు అదే ఆడియన్స్ అంతా టిల్లు రోల్ ని బాగా ఇష్టపడి ఆ తర్వాత అతను చేస్తున్న ఏ పాత్ర అయినా దాంతో పోల్చుకుంటున్నారు. అక్కడ రిజల్ట్ తేడా కొట్టేస్తుంది. తెలుసు కదా సినిమా సిద్దు కాబట్టే డేర్ చేశాడన్న కామెంట్ ఉంది. ఐతే ఆడియన్స్ అతని నుంచి ఇంకా ఏదో ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అతని మీద ఉన్న ఈ ఇష్టమే అతన్ని సాదాసీదా పాత్రల్లో చూడలేకపోతున్నారు అనేలా ఉంది.అందుకే సిద్దు కూడా నెక్స్ట్ రాబోతున్న సినిమాలతో డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు రెడీ అనేలా ఉన్నాడు. బదాస్ తో పాటు మరో ప్రాజెక్ట్ సిద్దు చేస్తున్నాడు ఈ రెండు సినిమాలు సిద్దు ని ఇష్టపడే ఆడియన్స్ కి ఫుల్ ఫీస్ట్ అందిస్తుందని టాక్. మరి సిద్దు జొన్నలగడ్డ నెక్స్ట్ సినిమాలైనా సూపర్ సక్సెస్ ఇస్తాయా లేదా అన్నది చూడాలి. సిద్దు మాత్రం సక్సెస్ తో ఉత్సాహాన్ని తెచ్చుకున్నా తన ఫెయిల్యూర్స్ ని లెసన్స్ గా తీసుకుంటూ నెక్స్ట్ సినిమాలకు ఎలా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలి.. సూపర్ హిట్ సినిమాలు ఎలా అందించాలనే విషయం మీద గట్టి ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని అర్థమవుతుంది.



# శనివారం డైరెక్టర్‌తో స్టార్ హీరో!



కోలీవుడ్ స్టార్ కార్తీ నటుడిగా ఎంత బిజీగా ఉన్నాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. కొన్ని సినిమాలు సెట్స్ లో ఉండగానే కొత్త సినిమా కమిట్ మెంట్లు అంతే జరుగుతున్నాయి. ప్రస్తుతం 'వావాతయార్', 'సర్దార్-2', 'మార్షల్' చిత్రాల్లో నటిస్తున్నాడు. 'వా వాతయార్' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని డిసెంబర్లో రిలీజ్ కానుంది. 'సర్దార్ -2' కూడా షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర పనుల్లో ఉంది. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ విజువల్ ఎఫెక్ట్స్ కారణంగా డిలే అవుతుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ వచ్చే ఏడాది వరకూ ఉండదని తెలుస్తోంది. అలాగే 'మార్షల్' మాత్రం ఆన్ సెట్స్ లో ఉంది. ఇవి గాక కమిట్ అయిన చిత్రాలు కొన్ని ఉన్నాయి. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'ఖైదీ 2' పట్టాలెక్కించాలి. అలాగే టాలీవుడ్ డైరెక్టర్ శైలేష్ కొలనుతో 'హిట్ 3' లోనూ భాగమయ్యాడు. ఈ సారి కేసు విచారణ అధికారి బాధ్యతలు కార్తీ తీసుకున్నాడు. ఈ రెండు పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఎలా లేదన్నా? ఏడాది సమయం పడుతుంది. అదీ అన్ని అనుకున్నట్లు జరిగితేనే ఆ సమయం లేదంటే? అంతకు మించి ఎక్కువగానే సమయం పట్టొచ్చు. ఇలా ఇంత బిజీగా ఉన్నా? కార్తీ కొత్త కమిట్ మెంట్ల జోరు మాత్రం తగ్గించడం లేదు.తాజాగా మరో టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. ఇటీవలే వివేక్ ఓ స్టోరీ నేరేట్ చేసాడట. దానిపై కార్తీ పాజిటివ్ గా ఉన్నాడని తెలిసింది. బౌండెడ్ స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని మరోసారి మీట్ అవ్వమని చెప్పాడుట. ఈ చిత్రాన్ని నిర్మించడానికి టాలీవుడ్ నుంచి ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ముందుకొస్తుంది. ఆ సంస్థ ద్వారానే వివేక్ కార్తీ వరకూ చేరాడట. లేదంటే కార్తీ తో సినిమా అంటే తమిళ నిర్మాతలే కర్చీప్ వేస్తారు. అన్ని ఒకే అయితే గనుక ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ్ లో తెరకెక్కించే అవకాశం ఉంటుంది. అయితే ఇది ఇప్పటికప్పుడు పట్టాలెక్కుతుందా? లేదా? అన్నది దర్శకుడి సామర్థ్యం మీద అధరా పడి ఉంటుంది.'మార్షల్' అనంతరం కార్తీ 'ఖైదీ 2'ని మొదలు పెడతాడు. ఇప్పటికే ఈ సినిమా మొదలవ్వాలి. కానీ లోకేష్ కనగరాజ్ నటుడిగా కూడా ఎంట్రీ ఇవ్వడంతో డిలే అవుతుంది. ఆ సినిమా షూటింగ్ ముగించిన వెంటనే `ఖైదీ2` మొదల వుతుంది. ఇందులో కార్తీ మెయిన్ లీడ్ పోషిస్తున్నాడు. పాత్ర కాస్త కఠినంగానే ఉంటుంది.



# అంతకు మించి ఏమీ చెప్పలేను

అభిమానం అనేది చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి బంధం లేకుండా ఓ పరిచయం లేని వ్యక్తిని ప్రేక్షకులు అంతలా ఎలా అభిమానిస్తారనిపించేది. 'ఆంధ్ర కింగ్ తాలూకా' కథ విన్నాక ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది" అంది నటి భాగ్యశ్రీ బోర్సే. ఆమె.. రామ్ పోతినేని జంటగా నటించిన ఈ సినిమాని పి.మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది.ఈ నేపథ్యంలోనే భాగ్యశ్రీ గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ "నేను ఉత్తరాది నుంచి తెలుగులోకి వచ్చినప్పుడు ఇక్కడి ప్రేక్షకులు ఒక స్టార్‌ని ఇంత గొప్పగా ఎలా ఆరాధిస్తారో.. ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. ఈ కథలో అలాంటి ఓ అంశం ఉంది. అలాగే ఓ స్వచ్ఛమైన ప్రేమకథతో అది ముడిపడి ఉంది. ఈ చిత్రంలో నేను మహాలక్ష్మి అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. కాలేజీ చదివే తను రామ్ పోషించిన సాగర్ పాత్రతో ప్రేమలో పడుతుంది. దీనికన్నా ఈ ప్రేమకథ గురించి ఎక్కువ చెప్పలేను. నాకోసం ఎలాంటి కథలు, పాత్రలు రాసి పెట్టి ఉన్నాయో నాకు తెలియదు. వచ్చిన ప్రతి పాత్రకు వందశాతం న్యాయం చేస్తూ విలక్షణ నటిగా పేరు తెచ్చుకోవాలని ఉంది. అనుష్క చేసిన 'అరుంధతి' లాంటి పాత్రలు చేయాలని ఉంది. నన్ను అందరూ తమ తెలుగమ్మాయిగా అభిమానిస్తున్నారు. ఇలాంటి అభిమానం, గౌరవం, ప్రేమ మరింత పొందాలని కోరుకుంటున్నా" అని చెప్పింది.

# తాగునీటి కోసం రూ.31.50 కోట్ల నిధులు మంజూరు

## ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్‌నగర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.31.50 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వా హరీష్ బాబు తెలిపారు. పట్టణాభివృద్ధి కోసం ఇది వరకు యుఐడిఎఫ్ కింద మంజూరు చేసిన రూ.18.70 కోట్ల నిధులకు ఇది అదనం. రెండు పద్దుల కింద రూ.50.20 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణంలో తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖను గతంలో కోరడం జరిగిందని. స్పందించిన కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్) పథకం కింద ఈ నిధులను మంజూరు చేసిందని. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ హౌజింగ్ బ్యాంక్ (ఎన్ హెచ్ బి) ఇచ్చిన ఈ నిధులతో పట్టణంలో తాగునీటి వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటాము. ఈ నిధులతో పట్టణంలో మూడు ఓవర్ హెడ్ ట్యాంక్లు, అండర్ గ్రౌండ్ పైపులైన్ విస్తరణ పనులు చేపట్టనున్నాము. ఇప్పటికే పట్టణంలో ఐదు ఓవర్ హెడ్ ట్యాంక్ల ద్వారా పట్టణవాసులకు ప్రతీ రోజు 8 వేల కిలో లీటర్ల నీటిని అందిస్తున్నాము అన్నారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో మరో మూడు ట్యాంక్లు (500 కెఎల్ (2), 800 కెఎల్ (1)) నిర్మాణం చేపడితే వీటి ద్వారా అదనంగా 1800 కిలో లీటర్ల నీటిని పట్టణవాసులకు అందించేందుకు అవకాశం ఉందని,ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నామన్నారు.



## చెకుముకి పోటీల్లో ప్రతిభ

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోమవార్ పేట ఉన్నత పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల సాయి చెక్కు ముఖి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు జిల్లా కన్వీనర్ అంకం గంగాధర్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి వారికి ప్రశంస పత్రాలను అందించారు. సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆకుల సుదర్శన్ ఉపాధ్యాయులు ఉన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన

## విద్యను అందించాలి

### ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్

**ఇంద్రవెల్లి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరి సరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండ లంలోని ఏమైకుంట గ్రామంలోని ఇంద్రవెల్లి రైతు ఉత్పాదక సంఘం జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముకడే ఉత్తమ్, సీఈవో నీలేష్ రాథోడ్ పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతో పాటు కుంటాల, అందకూర్, లింబ(కె), విట్టాపూర్ గ్రామాల్లో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. మత్స్య సంపదను కాపాడాలని మత్స్య సంపదతో ఎంతో అభివృద్ధి చందవచ్చని పేర్కొన్నారు. లింబ (కె) గ్రామంలో ముదిరాజ్ కులస్తులు మత్స్య కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు పాల్గొని మాట్లాడుతూ.. మత్స్య సంపదతో ఆర్థికంగా అభివృద్ధి చెందచ్చని, ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఉచితంగా చేప పిల్లలను అందించడం అభినందనీయమన్నారు.



# ఆ తల్లి సంతోషం ఎంతో సేపు నిలవలేదు

### రిమ్స్‌లో బాలింత, శిశువు మృతి
### వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
### విచారణ చేస్తున్నామన్న రిమ్స్ డైరెక్టర్



**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** పురిటి నొప్పులు పడుతూ మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి సంతోషం ఎంతో సేపు నిలవలేదు. తల్లితో పాటు పుట్టిన బిడ్డ మృతి చెందడంతో కుటుంబంలో పెను విషాదాన్ని మిగిల్చింది. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గుడిహత్నూర్ మండలం శాంతపూర్‌కి చెందిన గర్భిణి చిక్రం రుక్మాబాయికి రెండవ కాన్పు కోసం పురిటి నొప్పుల రావడంతో భర్త జ్ఞానదేవ్ ఈనెల 20న మధ్యాహ్నం 108 అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా కొద్దిసేపటికే పురిటి నొప్పులు అధికం అవ్వడంతో సాయంత్రం వైద్యులు ఆమెకు సిజేరి యన్ చేయగా, మగ బిడ్డని జన్మనిచ్చింది. అయితే పుట్టిన మగ బిడ్డ హార్ట్ బీట్ సరిగ్గా లేకపోవడంతో వైద్యులు గ్లాసులో ఉంచారు. ఇదిలా ఉంటే బెడ్ పై ఉన్న బాలింత చిక్రం రుక్మాబాయి అనుకోకుండా బెడ్ పై నుండి పడింది. ఐతే మెడిసిన్ కోసం బైటకు వెళ్ళిన భర్తకు ఈ విషయం సైతం ఆస్పత్రి సిబ్బంది చాలాసేపు చెప్పలేదని కుటుంబీకులు ఆరోపించారు. ఆరోగ్యం క్షీణించి అర్ధరాత్రి దాటాక పుట్టిన బిడ్డ మృతి చెందాడని, కొద్దిసేపటికే తల్లి సైతం మృతి చెందినట్లు తెలిపారు. ఆసుపత్రిలో భర్త జ్ఞానదేవ్ ఒక్కరు మాత్రమే ఉన్నారని, తమ గ్రామం నుంచి ఎవ్వరు రాకముందే ఆసుపత్రి సిబ్బంది హడావిడి చేసి భర్తతో సంతకం చేయించుకుని, శుక్రవారం ఉదయం 7 గంటలకే ఓ వాహనంలో తల్లి బిడ్డల మృతదేహాలను ఇంటికి తరలించారని కుటుంబీకులు ఆరోపించారు. అయితే తల్లీబిడ్డల మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.



### ఎన్నారై సహకారంతో

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**నెన్నల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** నెన్నల మండలంలోని కర్జి గ్రామంలో శుక్రవారం రాత్రి అమెరికా గుడిమల్ల మమత అనే ఎన్ఆర్ఐ సహకారంతో బెల్లంపల్లి రూరల్ సిఐ హనూక్ ఆధ్వర్యంలో 150 మంది నిరుపేదలకు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ చలి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నిరుపేదలకు చలి నుండి రక్షణ కల్పించేందుకు సామాజిక బాధ్యతగా కర్జి గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక సేవలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. నిరుపేదలకు దుప్పట్లను అందజేసి ఔదార్యం చూపిన గుడిమల్ల మమత ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### ట్రాక్టర్, మోటార్ సైకిల్ ఢీ

## ముగ్గురికి గాయాలు

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** ముథోల్ మండలంలోని మచ్కల్ ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్, మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్నాయని, ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయని ముథోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. ముథోల్ నుండి తన కుమార్తెతో కలిసి బైంసా మండలం సిద్దుర్ గ్రామానికి చెందిన హైమద్ మోటార్ సైకిల్‌పై తన స్వగ్రామానికి వెళ్తుండగా.. అదే సమయంలో దేగాం వైపు నుండి ముథోల్ వైపు వస్తున్న ట్రాక్టర్ ఎదురు ఎదురుగా ఢీకొన్నయి. దీంతో హైమద్ తో పాటు వారి కుమార్తె, ట్రాక్టర్ డ్రైవర్ కూడా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రి తరలించినట్టు ఎస్ఐ చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**ఆసిఫాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)** గత కొన్ని ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సురేందర్ రావు, పర్వతి రాజశేఖర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని, గతంలో హెల్త్ కార్డులు ఇచ్చినా అవి ఆసుపత్రులలో అనుమతించడం లేదన్నారు. అక్రెడిటేషన్‌ల కాల పరిమితి ముగిసి ఏడాదిన్నర గడిసినా నూత న కార్డులు మంజూరు చేయడం లేదని, కొత్త కార్డులు ఇవ్వాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు ఫిం చన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్, ఘనపురం మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లూరి సంతోష్, ఉపాధ్యక్షులు ఏం. రవి, నాయకులు లక్ష్మన్, నాగేందర్, కిరణ్, అబ్దుల్ సమీర్, రాజు పాల్గొన్నారు.



# సాగునీటి వృథా కాకుండా పొదుపుగా వాడుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
సాత్నాల ప్రాజెక్టు నుండి కెనాల్ ద్వారా విడుదలయ్యే నీటిని వృథా పోనివ్వకుండా సాగుకు వాడుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులకు సూచించారు. జిల్లాలోని సాత్నాల మండలంలోనీ సాత్నాల ప్రాజెక్టుకు గతంలో లెఫ్ట్, రైట్ కెనాల్ లకు లీకేజీ కారణంగా సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతుండగా, ఇటీవల కెనాల్ లకు మరమ్మతులు చేపట్టగా, శుక్రవారం సాగునీరు ను ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం సైదుపూర్ గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మిం చే కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.... గతంలో లీకేజీ కారణంగా సాగు నీరుని సరిగ్గా రైతులు ఉపయోగించుకోలేకపోయారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో సాగునీటి కోసం మరమ్మత్తు చేపట్టి నీటి విడుదల చేయడం జరిగిందని, ప్రాజెక్టుకు దిగువలో ఉన్న రైతులు నీరును వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు బండ్, గేటు, ఎలక్ట్రికల్, డ్రిప్ కోసం 16 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రూ6కోట్లతో 130 కమ్యూనిటీ షెడ్ల నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





## నేడు డయల్ యువర్ సీఎండీ

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలపై సింగరేణి సిఎండీతో ఈ నెల 22న డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని శ్రీరాంపూర్ జిఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ నాయక్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు "డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం"లో పాల్గొని సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు, అధికారుల సమస్యలను తెలుసుకుంటారన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చని, ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 040-23311338 నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## పంట పొలంలో భారీ కొండచిలువ



**బెజ్జూర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని కుకిడ పంట పొలాల్లో భారీ కొండచిలువ కూలీలకు కనిపించడంతో కూలీలు పరుగులు పెట్టారు. ఈ విషయం పొలం యజమానికి తెలపడంతో అక్కడికి చేరుకొని భారీ కొండచిలువను యువకులు వచ్చి పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు తెలిపారు. ఉదయం సమయంలో పాములు, కొండచిలువలు వరి కుప్పలలో ఉండే ప్రమాదం ఉందని తెల్లవారుజామున పంట పొలాలకు వెళ్లకూడదని రైతులు తెలుపుతున్నారు.

## సామూహిక వందేమాతర గీతాలాపణ

**మందమర్రి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ చౌరస్తాలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో గ్రామస్థులు, విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలపన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు డివి దీక్షితులు, దేవరనేని సంజీవరావులు మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతర నినాదం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని, బ్రిటిష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ వందేమాతర గీతాన్ని గుండెల్లో నింపుకుని దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని వారు కోరారు.



## బెల్లంపల్లిలో పట్టణంలో క్షుద్రపూజల కలకలం



**బెల్లంపల్లి, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు ఉమేష్ చంద్ర రోడ్డులో క్షుద్ర పూజల ఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఉమేష్ చంద్ర దారిలో ఒక దుకాణం ముందు అమావాస్య రోజు గురువారం రాత్రి బొమ్మ కోడిగుడ్లు పెట్టి పూజలు చేసిన ఘటన ప్రజలను తీవ్ర భయాందోళకు గురిచేసింది. శుక్రవారం దుకాణం తెరిచిన యజమానికి షాపు ముందు క్షుద్ర పూజలు చేసినట్టు కోడి గుడ్డు,ముగ్గులు పెట్టీ ఉన్నాయి. దుకాణం ముందు పూజల దృశ్యం చూసిన దుకాణం యజమాని ఒక్కసారిగా హడలెత్తిపోయాడు. పూజల వ్యవహారంతో అటు దుకాణం యజమాని, ఇటు బస్తీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఉమేష్ చంద్ర రోడ్డులో ప్రయాణించే ప్రజలను క్షుద్ర పూజలు వణికిస్తున్నాయి. క్షుద్ర పూజల భయంతో సదరు యాజమాని దుకాణం బందు పెట్టిన పరిస్థితి నెలకొంది.

## ఎన్టీఆర్ స్టేడియంలో అథ్లెటిక్ పోటీలు

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
అస్మిత అథ్లెటిక్స్ పోటీలు నిర్మల్ జిల్లాలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మనోజ్ భరద్వాజ్ విశిష్ట అతిథిగా సాట్స్ సెంట్రల్ అబ్జర్వర్ మేడం ఉమా గుప్తా, షాట్స్ అథ్లెటిక్స్ అబ్జర్వర్ రవీందర్ పాల్గొన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శామ్యూల్ ఆర్గనైజర్ గిరి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. దీనికి అతిథులుగా టిజిపేట అధ్యక్షులు నరాల సత్తయ్య, కార్యదర్శి వన్నెల భూమన్న గారు కోశాధికారి నచ్చేందర్, టీఎస్ పేట అధ్యక్షులు అంబాజీ గారు కార్యదర్శి డేవిడ్, సీనియర్ ఎన్ఎస్ఏ అకాడమీ డైరెక్టర్ కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు పోశెట్టి రమణారావు జమున బుచ్చి రామారావు వంశీ విలాస్ వన్ టూ త్రీ సంజీవ్ ముఖేష్ సాయి సంగీత అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులలకు చేప పిల్లల పంపిణీ



**లక్షెట్టిపేట, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట మండలంలో మత్స్యశాఖ అధికారి విగ్నేష్ చేప పిల్లలను పంపిణీ చేశారు. శుక్రవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మండలంలోని ఏడు మత్స్య సహకార సంఘాల సొసైటీల పరిధిలోని 29 కుంటలకు చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 29 చెరువులకుగాను 90 లక్షల 20 వేల చేప పిల్లల పంపిణీ చేశామని, అదే విధంగా మంచిర్యాల జిల్లాలో నాలుగో తేదీన ప్రతిష్టాత్మకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొని కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇంకా 60 నుంచి 70 లక్షల వరకు చేప పిల్ల పంపిణీ మత్స్య కార సహకార సంఘాల సొసైటీలకు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకార సహకార సొసైటీ సంఘాలు వినియోగించుకొని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షుడు ఆరీఫ్, మాజీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెలి రాజు, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కందుల మోహన్, సత్తన్న, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తి విజ్ఞ తేజకు ఆర్యవైశ్య కార్పొరేషన్ పదవి

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ నిర్మల్ జిల్లా ఇంచార్జీగా నిర్మల్ పట్టణంలోని గాంధీ చౌక్ కు చెందిన పత్తి విజ్ఞ తేజ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాదులోని ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆర్యవైశ్యులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. విశ్వతేజ జిల్లా ఇంచార్జీగా నియామకం పట్ల నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## మాలధారణ చేపట్టిన అబ్దుల్లాపూర్ అయ్యప్ప స్వాములు

**లోకేశ్వరం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టిన స్వాములు దీక్ష నియమనిష్ఠలతో చేపట్టాలని గురుస్వాములు ఆలయ గురుస్వామి సాయినాథ్ అన్నారు. శుక్రవారం భైంసా పట్టణంలోని కొండపై కొలువై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం, దేవాలయంలో అబ్దుల్లాపూర్ సన్నిధానం స్వాములు పలువురు భక్తులు మాలధారణ చేపట్టారు. ఈ సందర్భంగా మైత్రి సాయినాథ్ స్వాములు మాట్లాడుతూ.. శబరి కొండ శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టిన స్వాములు మండల కాలం దీక్ష ఎంతో పవిత్రంగా చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని దేశం ధర్మం కోసం పాటుపడాలని అన్నారు. అయ్యప్ప మాలధారణ చేపట్టడం పూర్వజన్మ సుకృతమని నిష్టతో దీక్ష కాలం పూర్తిచేసి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కన్య స్వాములకు గురుస్వాములు పలు సలహాలు సూచనలు చేస్తూ దీక్ష ఎంతో పవిత్రంగా చేపట్టాలన్నారు. 22 మంది, అయ్యప్ప భక్తులు మాలధారణ చేపట్టారు.








# కొనుగోళ్లలో కొర్రీలపై కన్నెర్ర

- భోరజ్‌లోని జాతీయ రహదారిపై అఖిలపక్షం ధర్నా
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు
- పత్తి, సోయాబీన్ కొనకుండా నిబంధనల పేరిట ఇబ్బందులు పెడుతున్నారంటూ ఆగ్రహం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు
- ఎంపీ, ఎమ్మెల్యేలు ఏం చేశారో చెప్పాలి
- మాజీ మంత్రి జోగురామన్న
- సమస్యలపై స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

పత్తి, సోయాబీన్ కొనుగోళ్లలో సీసీఐ, మార్క్‌ఫెడ్‌లు కొర్రీలు పెట్టడంపై కర్షకులు, అఖిలపక్షం నాయకులు కన్నెర్ర చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి-44పై అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా, ఆయా ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వాహనాలు, బైక్‌లు, ఎండ్లబండ్లలో వచ్చి మండుటెండలో రోడ్డుపై బైఠాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు తమ వెంట జొన్న (సద్ది) రొట్టెలు తెచ్చుకోగా, మాజీ మంత్రి జోగు రామన్న, ఆయా పార్టీల నాయకులు తింటూ నిరసన తెలిపారు. ఆపై రైతులు మాట్లాడుతూ సీసీఐ ఆధ్వర్యంలో పత్తికి క్వింటాలుకు రూ.8110, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సోయాకు క్వింటాలుకు రూ.5328 చొప్పున మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, మార్కెట్ యార్డుకు పత్తి, సోయాబీన్ అమ్మకానికి తీసుకొస్తే నిబంధనల పేరిట ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించడం లేదంటూ మండిపడ్డారు. ఇకనైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తి, సోయా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆందోళన చేపట్టడంతో ఇరు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

**ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాం...**

అఖిలపక్షం నాయకులు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర దక్కకుండా చేస్తున్నాయని అఖిలపక్షం నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల నుంచి కార్పొరేట్ కంపెనీలు దిగుమతి చేసుకునే పత్తిపై కేంద్రం 11 శాతం సుంకం ఎందుకు ఎత్తివేసిందని ప్రశ్నించారు. తేమ ఎక్కువ ఉందని సీసీఐ పత్తి కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నదని, జిల్లాలో 8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనప్పుడు సహజంగా తేమ శాతం ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులు చేసేదేమి ఉంటుందని ప్రశ్నించారు. అలాగే కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లు చేపడుతుండగా, రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, పాత పద్ధతిలోనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇకనైనా రైతుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు బండి దత్తాత్రి, మల్లేశ్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు శ్రీనివాస్, నంది రామయ్య, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెం బొర్రన్న, వినేష్, శివ కుమార్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఎస్.జి.ఎఫ్. అండర్- 17 బాలుర ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీం జిల్లాల జట్లు పాల్గొంటున్నాయి. ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యుడు డా. క్రాంతి కుమార్, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన మాట్లాడారు. ఈ పోటీ ప్రపంచంలో క్రికెట్ రంగంలో రాణించాలంటే ముందుగా ఫిట్ నెస్ ఉండాలన్నారు. నిరంతర సాధన, క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. జిల్లా కార్యదర్శి ఆడే రామేశ్వర్ పాల్గొన్నారు.

## నిర్మల్‌లో అప్పుడే పుట్టిన పసికందు మృతి

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో అప్పుడే పుట్టిన పసికందు మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామానికి చెందిన గంగలక్ష్మి అనే మహిళ మగశిశువుకు జన్మనిచ్చింది. అయితే ఆ శిశువును శుభ్రం చేయడానికి మరో ప్రైవేటు పిల్లల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది శిశువును శుభ్రం చేస్తుండగా.. కబోర్డు ఒక్కసారిగా విరిగి పసికందుపై పడింది. దీంతో తీవ్రంగా గాయపడిన శిశువు మృతి చెందాడు.

## కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా నితిక పంత్



- ఆదిలాబాద్ జిల్లాకు అదనపు ఎస్పీ(అడ్మిన్)గా మౌనిక
- కాజల్ సింగ్‌కు ఉట్నూర్‌లోనే పదోన్నతి, పోస్టింగ్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో శుక్రవారం పలువురు ఐపీఎస్‌ల బదిలీలు చోటు చేసుకున్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని యాపల్‌గూడ 2-బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేస్తున్న నితిక పంత్‌కు స్థానచలనం కలిగింది. గతేడాది జూన్ 24న ఇక్కడికి బదిలీపై వచ్చి దాదాపు 17నెలల పాటు కొనసాగారు. తాజాగా కుమురంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా బదిలీ అయ్యారు. అలాగే జిల్లాలో ఏడాదిన్నర కాలంగా ఖాళీగా ఉన్న అదనపు ఎస్పీ(అడ్మిన్) పోస్టును ప్రస్తుతం భర్తీ చేశారు. నల్గొండ జిల్లాలోని దేవరకొండ ఏఎస్పీగా పనిచేస్తున్న పి.మౌనిక బదిలీపై ఇక్కడికి రానున్నారు. కాగా ఈమె ఐటీడీఏ ఇంచార్జీ పీవో, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సతీమణి. ఇదిలా ఉండగా ఉట్నూర్ డీఎస్పీగా పనిచేస్తూ ఇటీవల అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన కాజల్ సింగ్‌కు ఉట్నూర్‌లోనే పోస్టింగ్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బదిలీ

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీగా నితిక పంత్**



**ఆసిఫాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ బదిలీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈక్రమంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ గవర్నర్ ఏడీసీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ జిల్లాలోని యాపల్‌గూడ పోలీస్ కమాండెంట్ నితిక పంత్ జిల్లాకు రానున్నారు.

**బాధ్యతలు చేట్టిన ఐదున్నర నెలలకే..**

జూన్ 5న కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా కాంతిలాల్ పాటిల్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఐదున్నర నెలలు మాత్రమే విధులు నిర్వ ర్తించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేశారు. ముఖ్యంగా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారు. డ్రోన్ కెమెరాలతో మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగును గుర్తించి పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది 72 గంజాయి కేసులు నమోదు చేసి, 122 మందిని అరెస్టు చేశారు. రూ.1,15,41,002 విలువైన 2,245 కిలోల గంజాయిని పట్టుకున్నారు. అలాగే సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపి నిందితులను అరెస్టు చేయించారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడిన గుజరాత్‌కు చెందిన పంకజ్ లాలాజీ, శైలేష్ సల్లుభాయ్‌లను రెస్టు చేసి, డబ్బులు రికవరీ చేయించారు. సైబర్ నేరాల నుంచి రక్షించుకునే విధానాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

## నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్

**భైంసా ఏఎస్పీగా రాజేశ్ మీనా**




**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో పలువురు ఐపీఎ స్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా నిర్మల్ ఏఎస్పీగా పని చేస్తున్న రాజేశ్ మీనాను భైం సా ఎస్డీపీవోగా బదిలీ చేశా రు. పత్తిపాక సాయికిరణ్ నిర్మల్ ఏఎస్పీగా నియమి తులయ్యారు. భైంసా ఎస్డీపీవోగా పనిచేస్తున్న పని చేస్తున్న అవినాష్ కుమార్‌ను కొత్తగూడెం అదనపు ఎస్పీగా బదిలీ చేశారు. 2024, జూలై 4 భైంసా ఏఎ స్పీగా బాధ్యతలు స్వీకరించిన అవినాష్ కుమార్ భైంసా పోలీస్ సబ్ డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు. అసాల్ట్ కమాండర్(గ్రేహౌండ్స్) గా పని చేసిన ఆయన తొలుత భైంసాలో ఏఎస్పీగా బా ధ్యతలు చేపట్టగా, ఇటీవలే అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. బిహార్‌కు చెందిన ఆయన, ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2021లో ఐపీఎస్‌గా ఎంపికయ్యారు.

## నేడు జిల్లాలో ఐక్యత మార్చ్

**ఇంచార్జ్ జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్**

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22వ తేదీ ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు ఏక్ భారత్-ఆత్మ నిర్భర్ భారత్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా యువజన అధికారి, మేరా యువ భారత్ ఉమ్మడి జిల్లా అధికారి శైలి బెల్లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆస్పత్రిలో మరో చిన్నారి మృతి

**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నగరంలోని ప్రైవేటఆస్పత్రిలో బాలుడు మృతి చెంది ఒక రోజైనా గడువక ముందే మరో ప్రైవేటు ఆస్పత్రిలో ఇంకో చిన్నారి చనిపోయింది. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. మృతికి కారణమైన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రుద్రాపూర్ గ్రామానికి చెందిన కపాల వెంకటేష్, శ్రీవాణి దంపతుల కూతురు సాహితీ (6) జ్వరంతో బాధపడుతుండగా ఈ నెల 15న మంచిర్యాలలోని ప్రైవేటు పిల్లల ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యుడు చిన్నారికి డెంగీ జ్వరం వచ్చిందని వైద్యం ప్రారంభించాడు. రోజు రోజుకు సాహితీ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం అందించేందుకు గురువారం వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. పరిస్థితి విషమించి చనిపోయినట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు శుక్రవారం ఆస్పత్రి యాజమాన్యాన్ని నిలదీయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. మృతికి కారణమైన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట బైఠాయించారు. అనంతరం ఇరువర్గాల చర్చలు విఫలం కావడంతో వైద్యుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వైద్యుడిని సంప్రదించగా.. చిన్నారి శరీరం వైద్యానికి సహకరించక పోవడంతో ప్లేట్లెట్స్ ఎక్కించామన్నారు. పూర్తి స్థాయి వైద్యం అందించామన్నారు.

# ముధోల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌజ్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. సిఐ మల్లేష్, ఎస్‌ఐ బిట్ల పెర్సిస్‌లు పోలీస్ స్టేషన్ వ్యవస్థ, నిర్వహణ గురించి విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ స్టేషన్లో ఉన్న లాకప్ గది, వైర్లెస్ సెట్ వాడకం, కేసుల నమోదు, రిసెప్షన్ కౌంటర్, తుపాకుల వాడకం గురించి క్లుప్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తారన్నారు. పోలీసులు విధి నిర్వహణలో 24 గంటలు ప్రజల భద్రతకే పెద్ద పీటవేస్తారని వారు పేర్కొన్నారు. మీ పరిసరాల్లో ఏదైనా సంఘటన జరిగితే పోలీసులకు తెలియజేయాల్సిన బాధ్యత గురించి




విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేయాలన్నారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అన్నారు. పాఠశాలలో ఏదైనా ఇబ్బంది ఎదురైనా విద్యార్థులు పోలీసులను సంప్రదించవచ్చని వారు సూచించారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**ముథోల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
కుంటాల సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ శుక్రవారం రోజు కుంటాల మండలంలోని విఠ్ఠాపూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతూ ఫోన్‌లకు వాట్సాప్ కాల్ చేస్తూ పోలీస్ రూపంలో నకిలీ గుర్తు తెలియని వ్యక్తులు నమ్మించి మోసం చేస్తారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు వాట్సప్‌లోని కాల్ చేయరని, అలాంటి కాలు ఎత్తవద్దని తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరస్తులు గాని ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంక్ పాసుబుక్ అడుగుతే ఇవ్వకూడదని దాని వలన కూడా సైబర్ మోసం చేసే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ చట్టాల గురించి అవగాహన కల్పించారు పోలీస్ చట్టానికి విరుద్ధంగా కార్యకలాపాలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలపై సైతం అవగాహన కల్పించారు. స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంల్లోనే ధాన్యం విక్రయించాలి

**నిర్మల్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని రైతులు వరి ధాన్యం విక్రయించుకోవాలని నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాదాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర ఉంటుందని రైతులకు అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంరెడ్డి పాల్గొన్నారు.



## బాల్యవివాహాలను అరికట్టాలి

**బజార్‌హత్నూర్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహాలను అరికట్టాలని డిహెచ్ఈడబ్ల్యూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల క్యాంపెన్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బాల్య వివాహ ముక్త్ భారత్ పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల వలన కలిగే అన్ని రకాల అవరోధాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఒకవేళ మన చుట్టుపక్కల బాల్య వివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి అందించాలని, బాలలందరూ వారికి రాజ్యాంగం కల్పించిన టువంటి హక్కులు వినియోగించుకుంటూ హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వెంటనే నెంబర్ కి కాల్ చేసి




సమస్యను చెప్పాలని తెలిపారు. పిల్లలందరూ క్రమశిక్షణతో మెలిగి వారి జీవితంలో అభివృద్ధి చెంది తద్వారా వారి సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్ ఎన్జీవో మండల కోఆర్డినేటర్ నారాయణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవంగా బ్రతికే అవకాశం కల్పించండి

**జాదవ్ పుండలిక్ రావు పాటిల్**

**లోకేశ్వరం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**



దేశాన్ని పరిపాలించే ప్రధాన మంత్రి, మంత్రులు పీఎఫ్ పింఛన్దారులు గౌరవంగా బ్రతికే అవకాశం కల్పించాలని ప్రావిడెంట్ ఫండ్ పింఛన్ వినియోగదారుల సంఘం భైంసా డివిజన్ అధ్యక్షులు జాదవ్ పుండలిక్ రావు పాటిల్ కోరారు. జీవి తాంతం ఉద్యోగం చేసి, పదవీ విరమణ తరువాత వచ్చే ప్రావిడెంట్ ఫండ్ పింఛను వెయ్యి రూపా యలు పింఛన్దారుల కనీస అవసరాలు తీర్చడం లేదని హాయ్ అన్న ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు, మరోవైపు వృద్ధాప్యంలో వచ్చే జబ్బులు పింఛన్దా రులకు పట్టిపీడిస్తున్నాయని తెలిపారు. ఇటువంటి సమస్యలతో పింఛన్దారులు సమస్యల సుడిగుం డంలో జీవిస్తూ ఉంటే గౌరవంగా ఏ విధంగా జీవి స్తారని ఆయన ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు పింఛన్దారుల స్థితిగతులు పట్టించుకోక పోవడంతో పింఛన్దారులు చాలీచాలని డబ్బులతో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. కనీస పీఎఫ్ పెన్షన్ రూ7500 చేసి, పింఛన్దారుల స్థితిగతులను మార్చే ప్రయత్నం చేస్తేనే, పింఛన్దారులు ప్రశాంతమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉందని అన్నారు. వృద్ధాప్యంలో ప్రతి విషయానికి కుటుంబ సభ్యులపై ఆధారపడి జీవిం చవలసి వస్తుందన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి పింఛన్దారులు ప్రశాంతంగా, గౌరవంగా బ్రతికే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేష్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని, హైదరాబాద్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి సమస్య శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అదే విధంగా హెల్త్ కార్డులు ఎందుకూ పనికిరావడం లేదన్నారు. హెల్త్ కార్డులు ఉన్నా వీటిని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులు గౌరవించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్ యాదవ్, మధుసూదన్, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెంకటస్వామి, కోశాధికారి రాజేష్, ఉపాధ్యక్షులు జీవన్ బాబు, సమ్మయ్య, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**తలమడుగు, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలంలోని బరంపూర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ.. వ్యక్తులు ఆకస్మిక గుండెపోటుకు గురైనప్పుడు లేదా కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు లేదా కరెంటు షాక్ వంటి ప్రమాదాలు జరిగినప్పుడు గుండెను మళ్లీ పనిచేసేలా సిపిఆర్ చేయడం వలన వ్యక్తులు రక్షించబడతారని తెలిపారు. సుమారు 80 శాతం వ్యక్తులు సిపిఆర్ చేయకపోవడం వలన మరణానికి దగ్గరవుతున్నారని తెలిపారు. సిపిఆర్ పై అవగాహన పెంచుకోవడం వలన చనిపోయిన వ్యక్తులను మళ్లీ బ్రతికించే అవకాశం ఉంటుందని తెలిపారు. తదనంతరం విద్యార్థులకు సిపిఆర్ పై



ప్రాక్టికల్స్ నిర్వహించడం జరిగింది. ప్రతి విద్యార్థి సిపిఆర్ ఎలా చేయాలో చేసి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రజ్ఞ జ్యోతి, ఉపాధ్యాయులు సంగీత, సుజాత, లక్ష్మి నారాయణ అంపెల్లి, అమరేందర్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**లోకేశ్వరం, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండలం అబ్దుల్లాపూర్ గ్రామ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు, వస్తాపూర్,అబ్దుల్లాపూర్, కనకాపూర్, జోహార్ పూర్, తోటల లో బోరేగాం, ఈ గ్రామాలకు శని వారం మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని ముధోల్ నుండి 33 కెవి లైన్ ఉదయం గం టల 11:00 నుండి సాయంత్రం 4:00 వరకు అబ్దుల్లాపూర్ సబ్ స్టేషన్ పరిధి చుట్టుపక్క గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**కాసిపేట, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పెద్దనపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఎస్ కృష్ణారావును ఐటీడీఏ అధికారులు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సస్పెన్షన్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యార్థులతో తీసుకోవాల్సిన ఫోటోలను సూచన ప్రకారం అప్‌లోడ్ చేయకపోవడం, ముందు అనుమతి తీసుకోకుండా సెలవులు తీసుకున్నారు. గతంలో జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, హెచ్చరిక మెమో ఉన్నప్పటికీ హాజరు, విధుల నిర్వహణలో ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడం, అకాడమిక్ రిజిస్టర్లు, రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం పట్ల సస్పెండ్ చేశారు. ఉత్తర్వులు అమలు ఉన్నంత కాలం ఎటువంటి అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.





## పిల్లల హక్కుల పరిరక్షణలో

# ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- రాష్ట్ర చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి
- బాలల భద్రత, బాల్య వివాహాల నియంత్రణ, పోక్సో చట్టం అమలు, చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థపై అధికారులతో ఆమె సమీక్ష సమావేశం

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

పిల్లల రక్షణ, భద్రత, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీత దయాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల బాలల భద్రత, బాల్య వివాహాల నియంత్రణ, పోక్సో చట్టం అమలు, చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థపై అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పిల్లలకు రక్షణ, విద్య, ఆరోగ్యం, గౌరవంతో జీవించే హక్కులు ఉన్నాయని, ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం మొత్తం పాలుపంచుకోవాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా బాల్య వివాహాలు నమోదవడం ఆందోళనకరమని పేర్కొన్న ఆమె, సమాచారం వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని, బాల్య వివాహ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అలాగే హాస్టళ్లు, ఆశ్రమాలు, పాఠశాలల్లో పిల్లలపై వేధింపులు, దుర్వినియోగం, నిర్లక్ష్యంపై జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో పిల్లలు సైబర్ మోసాలు, అనారోగ్యకర ఆన్‌లైన్ గేమ్స్ ప్రభావానికి గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ఆన్‌లైన్ ప్రవర్తనను గమనించాలని, వారు ఏయాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశాలపై అవగాహన తప్పనిసరి అని సూచించారు. బాలల అత్యవసర సమస్యల పరిష్కారానికి చైల్డ్‌లైన్ 1098 సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పాక్సో చట్టం అమలు, బాల కార్మిక నిర్మూలన, సీపీఎస్ బలోపేతంపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో చిన్నారుల రక్షణకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్టుగా తెలిపారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఇప్పటి వరకు మొత్తం 354 మంది చిన్నారులను గుర్తించి, డ్రాప్‌అవుట్ పిల్లలను బడిలో చేర్పించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. షీ టీమ్, భరోసా సెంటర్, ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా కళాజాత బృందాల సహాయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణ కోసం పటిష్ట చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 83 పాక్సో కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. బడిబాట ప్రోగ్రాం కింద కెజీబీవీలు, పాఠశాలలు, భవిత కేంద్రాల్లో మరుగుదొడ్లు, భవనాలు, పెయింటింగ్ వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. 70 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని, వైద్య సేవల నాణ్యతను మరింత పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. విద్య, ఆరోగ్య విభాగాల పురోగతిని ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 31 సెక్టర్లలో 931 అంగన్వాడీలు, 0-6 ఏళ్ల పిల్లలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 57 కేసులు నమోదు చేసి విచారణ జరిపామని తెలిపారు. డ్రాప్‌అవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. 2023 నుంచి ఇప్పటివరకు 44 బాల్య వివాహ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 120 పాక్సో కేసుల్లో పరిహారం అందించడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్నవారిపై కేసులు నమోదు చేశామని, రక్షిత వాతావరణం కల్పించి బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించామన్నారు. గ్రామాల్లో బాల్య వివాహ నిరోధక కమిటీలు ఏర్పాటు చేసి, బాల్య వివాహాల పరిణామాలపై వాల్ పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో బలశక్తి, అమ్మ రక్షిత కార్యక్రమాల పురోగతిని వివరించారు. అనంతరం కమిషన్ చైర్ పర్సన్, సభ్యులను శాలువా, జ్ఞాపికలతో కలెక్టర్ సత్కరించారు. అంతకుముందు పట్టణ కేజీబీవి, రిక్షా కాలనీ లోని అంగన్వాడీ కేంద్రాన్ని బాలల కమిషన్ బృందం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు వందన గౌడ్, అపర్ణ, సరిత, ప్రేమలత, వచన్ కుమార్, ఆదిలాబాద్, నిర్మల్ ఏఎస్పీ లు సురేందర్ రావు, అవినాష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డిఎమ్ అండ్ ఎచ్,ఓ రాథోడ్ నరేందర్, నిర్మల్ డిఇఓ బోజన్న, ప్రోగ్రాం కోర్డినేటర్ డా.సౌమ్య, విద్యా, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీస్, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని

# పెంపొందించుకోవాలి

### ఎంఈఓ సోమయ్య

**ఆదిలాబాద్, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటూ శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ఎదిగినట్లయితే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఎంఈఓ సోమయ్య అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్లను విడుదల చేశారు. చిన్నతనం నుంచే విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునారు. ఈ కార్యక్రమంలో టీయుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరాం, ఏఎస్ఓ గోవర్ధన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్, జిల్లా అధ్యక్షులు ఉమాకాంత్, జిల్లా నాయకులు గంగయ, ఆత్రం సంతోష్ కుమార్, నాగరాజు, నారాయణ, లింగారెడ్డి, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ దేవేందర్ పటాస్కర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, నవంబర్ 21 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లులో సిసిఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సి.ఎం.డి. తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్‌లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చెన్నూర్, లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి.ఆర్. జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.